

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

40 వసంతాల తెలుగుదేశం


Voice of the leader

నేను వయస్సులో పెద్దవాడిని. అయినా, యువకుడిలా ఆలోచిస్తాను. రాబోయే 30ఏళ్లలో ఏం జరుగుతుందో ఇప్పుడే ఆలోచించి పనిచేస్తాను. అదే నా విధానం.



వాతావరణం 34° 31° 30° 32°

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# అవినీతిని కక్కిస్తా

## ఉత్తరాంధ్రలో చంద్రబాబు గర్జన


ఉత్తరాంధ్రలో సంపదను అంతటినీ వైసీపీ నాయకులు దోచేసి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆరోపించారు. టీడీపీ అధికారంలోకి రాగానే అవినీతి సొమ్ము అంతా కక్కిస్తానని హెచ్చరించారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లాలో గురువారం చంద్రబాబు పర్యటించారు. రాజాంలో భారీ జనసందోహం ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగిస్తూ వైసీపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఉత్తరాంధ్రలో దాదాపు రూ.40వేల కోట్ల మేర అవినీతి జరిగిందని చెప్పారు. మెడమీద కత్తిపెట్టి ఆస్తులు రాయించుకునే దుర్మార్గానికి ఒడిగడుతున్నారన్నారు. విశాఖలో దసపల్లా భూములు, రుషికొండలతో పాటు ఎన్నో కంపెనీలు, సంస్థలు వైసీపీ నాయకుల ధన దాహానికి బలయ్యాయని ఆయన ఆరోపించారు. అమరావతిని ఏకైక రాజధానిగా కొనసాగిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. మూడు రాజధానుల పేరిట వైసీపీ నాయకులు ఆడుతున్న నాటకాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు. వారందరికీ విశాఖ లేదా ఉత్తరాంధ్రపై ఏమాత్రం ప్రేమలేదని, వారిదృష్టి అంతా ఇక్కడి ప్రజల సంపద దోచుకోవడం పైనేనని చంద్రబాబు వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం జనులను బానిసలుగా చూస్తున్నదన్నారు. ప్రభుత్వానికి బుద్ధి చెప్పే సత్తా జనులకు వుందని ఆయన చెప్పారు. జనులకు సాధికారిత చేకూర్చింది టీడీపీ హయాంలోనే నన్నారు. వైసీపీ పాలనలో వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నాయకులు చేసే పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయన్నారు. తాను ఏనాడూ ఓటమిని అంగీకరించలేదని చెప్పారు. ఈ రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న సైతాన్‌ను పారద్రోలి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. అందుకు ప్రజలంతా తనకు మద్దతు ఇవ్వాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. పేదలపై మోయలేని పన్నుల భారాన్ని మోపుతూ, వారిని విలువపూరా దగా చేస్తున్న వైసీపీ ప్రభుత్వానికి కొనసాగే అర్హత లేదన్నారు.

> "పేదరికం లేని సమాజం ఎన్టీఆర్ ఆశయం. కల. అది నెరవేర్చే బాధ్యత నాది. పేదలను అందగా ఉంటా. అర్థిక అసమానతలు తొలగిస్తా. సంపద సృష్టిస్తా. ఆదాయం పెంచుతా. సంక్షేమం కొనసాగిస్తా.
> -చంద్రబాబునాయుడు

LISTEN WATCH

అభిప్రాయం

తెలంగాణాలోనూ టీడీపీ పుంజుకుంటుందని భావిస్తున్నారా?



| | | |
|---|---|---|
| 90% | 5% | 5% |
| అవును | లేదు | చెప్పలేం |

రేపటి ప్రశ్న : కాపు రిజర్వేషన్ అమలులో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని భావిస్తున్నారా?

చైతన్య దీపిక



అవినీతి మా పుట్టే పెడగా పెట్టే నాయకుడు

## కొత్త వైరస్ కలవరం: మోదీ సమీక్ష

పొరుగు దేశమైన చైనా, పలు దేశాల్లో కరోనా మహమ్మారి విజృంభిస్తున్న నేపథ్యంలో అప్రమత్తమైన కేంద్రం పలు ముందు జాగ్రత్తలు తీసుకునేందుకు సిద్ధమయింది. ఇందులో భాగంగా ప్రధాని మోదీ పలువురు అధికారులు, మంత్రులతో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. దీనికి కొడు వేరియంట్ బిఎఫ్ 7కు సంబంధించిన నాలుగు కేసులు భారత్‌లో నమోదయ్యాయనే సమాచారం కేంద్రాన్ని మరింత జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరాన్ని నొక్కిచెప్పింది. ఇదే విషయంపై రానున్న క్రిస్మస్ రోజుల్లో ప్రజలకు కేంద్రం కొన్ని సూచనలు చేసే అవకాశముందని అంటున్నారు. వివిధ అంతర్జాతీయ విమానాశ్రయాల్లో ఇప్పటికే ర్యాండమ్ పరీక్షలు నిర్వహించేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది.

కొత్త హంగులతో చైతన్యరథం

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని అలరించబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికీ చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావడానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక హంగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సందేశాలు, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE



వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు త్వరలోనే గద్దె దించుతారు



జగన్‌లో గోబెల్స్ పాలన నడుస్తోంది: అచ్చెన్నాయుడు



చంద్రబాబు పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు



చంద్రబాబు తెలంగాణ పర్యటన విశేషాలు

ఉత్తరాంధ్ర

చైతన్యరథం

https://www.telugudesam.org/

రాష్ట్రంలో అఘాయిత్యాలు పెరిగిపోయాయి. మహిళలు, బాలికలకు రక్షణ లేకుండా పోయింది. హోంమంత్రిగా మహిళ ఉండి ఏం లాభం.

– గౌతు శిరిష, పలాస టీడీపీ ప్రధాన కార్యదర్శి



సహకరించండి

తెలుసుకోండి

## వైసిపిని గెలిపించడం ప్రజల ఖర్మ

సంతబొమ్మాళి మండలం, గోవిందపురం పంచాయతీ జొన్నలపాడు, సవరపేట గ్రామాలలో మండల టిడిపి నాయకులు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేసిందని, ధరలు పెంచుతూ ప్రజల పొట్ట కొడుతున్నారని టిడిపి నేతలు ఆరోపించారు. వైసిపిని గెలిపించడం ప్రజల ఖర్మ అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలన్నారు.

ఆశాభావం

## టిడిపికి అధికారం ఇస్తేనే రాష్ట్రం గాడిన పడుతుంది

విశాఖలోని జివిఎంసీ 79వ వార్డు పరిధి లంకెలపాలెం మరిడిమాంబ కాలనీలో గురువారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక నేతలు పర్యటించారు. గ్రామాల్లో సమస్యలు తెలుసుకున్నారు. మూడున్నరేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రం చిన్నా భిన్నమైందన్నారు. రాబోయే రోజుల్లో టిడిపికి అధికారం కట్టబెడితేనే రాష్ట్రం గాడిలో పడుతుందన్నారు.

మండిపాటు

## వైసిపి ప్రజావ్యతిరేక విధానాలపై ఆగ్రహం

విజయనగరం జిల్లా, భోగాపురం మండలం ముంజేరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. నెల్లిమర్ల నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పతివాడ నారాయణ స్వామినాయుడు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రజావ్యతిరేక విధానాలపై ఆయన మండిపడ్డారు. టిడిపి మండల అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, నీలపు అప్పలరామి రెడ్డి కోరారు.



# సంక్షేమం పేరుతో దోచుకుంటున్న వైసిపి

–చంద్రబాబు నాయకత్వాన్ని ప్రజలు బలపరచాలి
–శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి

సంక్షేమం పేరు చెప్పి రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను దోచుకుంటోందని శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆరోపించారు. శృంగవరపుకోట మండలం కాపు సోంపురం గ్రామంలో గురువారం ఎస్. కోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జిఎస్ఎస్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి గ్రామంలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నినాదాలు చేస్తూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఏర్పాటు చేసిన 9261292612 అనే నెంబరుకు సమస్యలతో బాధపడుతున్న ప్రజలు మిస్డ్ కాల్ ఇవ్వాలని ఆమె కోరారు. ఈ ప్రభుత్వ పాలనలో సామాన్య, మధ్యతరగతి, పేద కుటుంబాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని ప్రజలు బలపరచాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. క్లస్టర్ కోఆర్డినేటర్ ఇందుకూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పలాసలో కొండల్నే మాయం చేస్తున్నారు: గౌతు శిరీష

రాష్ట్రంలో వైసిపి అధికారం చేపట్టినప్పటి నుంచి ఆపార్టీ నేతలు కొండలు, గెడ్డలు, వాగులు, డి పట్టా భూములు సైతం ఆక్రమించుకుంటున్నారని, పలాస నియోజకవర్గంలో కొండలు మాయం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఆరోపించారు. పలాస మండలంలోని బ్రాహ్మణతర్లలో గురువారం రాష్టానికి ఇదేమి ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గౌతు శిరీషకు టిడిపి నాయకులు కార్యకర్తలు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. వైసిపి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ఎండగట్టారు.

దారుణం

## వంశధార నీరు సరఫరా చేశారా?

వైసిపి ప్రభుత్వంలో ధరలు ఆకాశాన్ని అంటాయని, పన్నులు విపరీతంగా పెంచుతున్నారని శిరీష ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది పలాస, వజ్రపుకొత్తూరు మండలాల భూములకు వంశధార నీరు సరఫరా చేశారా అని ఆమె ప్రశ్నించారు.



## చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి

పనితనం చూపిస్తేనే గుర్తింపు లభిస్తుందని విశాఖ దక్షిణ మాజీ ఎమ్మెల్యే, గజపతినగరం నియోజకవర్గ పరిశీలకులు గండి బాబ్జి అన్నారు. గజపతి నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణలో చంద్రబాబు పర్యటనపై సమావేశం నిర్వహించారు. విభేదాలు విస్మరించి చంద్రబాబు పర్యటన విజయవంతం చేయడానికి అందరూ కృషి చేయాలని కోరారు. సుమారు 20 వేల మందితో చంద్రబాబుకు ఘన స్వాగతం పలకాలన్నారు. గజపతి నగరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కొండపల్లి అప్పలనాయుడు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు పర్యటన విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి అన్నారు. రోడ్ షోలో పాల్గొనడమే కాకుండా విశాఖ ఎయిర్‌పోర్ట్ వరకు ఆయనను సాగనంపాలన్నారు. గజపతి నగరం మండల పార్టీ అధ్యక్షుడు అట్టాడ లక్ష్మనాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎంపీపీ గంట్యాడ శ్రీదేవి పాల్గొన్నారు.



LISTEN

ఉత్తరాంధ్రలోని రాజాంలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా గురువారం రాత్రి కేక్‌కట్ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు. మాజీమంత్రి కోండ్రు మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి

చైతన్యరథం

https://www.telugudesam.org/

వైసిపి నిరంకుశ పాలనలో రాష్ట్రంలో వేలాది మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. ధరల నియంత్రణ లేదు. విద్యా ఉద్యోగాలు లేవు. ఇదేమిటని ప్రశ్నిస్తే దాడులు, అరెస్టులు.

– కె యస్ జవహర్, మాజీ మంత్రి



## సంక్షిప్తం

బాధితుల కోసం

### ఫైర్ ఆక్సిడెంట్ బాధితులకు న్యాయం చేయాలి

ఫైర్ ఆక్సిడెంట్ బాధితులకు న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తాడేపల్లిగూడెం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి వలవల మల్లికార్జునరావు (బాబ్జి) కోరారు. ప్రత్తిపాడులోని 3ఫ్రెండ్స్ ఇండస్ట్రీస్‌లో జరిగిన ప్లాంట్ బ్లాస్టింగ్ ఫైర్ ఆక్సిడెంట్ ఘటనా స్థలాన్ని గురువారం ఆయన పరిశీలించి, బాధితులను ఓదార్చారు. పలువురు పార్టీ నాయకులు ఆయనతో పాటు ఉన్నారు.

పేదల కోసం

### తణుకులో 100వ రోజుకు చేరుకున్న 'అన్న క్యాంటీన్'

తణుకులో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ గురువారం కొనసాగించారు. వేల్పూరు రోడ్డులోని స్థానిక భీమవరం బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నదానం చేశారు. సుమారు 200 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండిపాటు

### నిత్యావసర ధరలు రోజురోజుకీ పెరుగుతున్నాయి

వైసిపి అధికారం చేపట్టాక రోజురోజుకి నిత్యావసర ధరలు పెరుగుతున్నాయని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మండిపడ్డారు. కడియం మండలం వేమగిరిలో గురువారం 'ఇదేమి కర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు త్వరలోనే గద్దె దింపుతారు: చినరాజప్ప

- అరాచకపాలన సాగిస్తున్న వైసిపి
- పెద్దాపురంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి

అరాచక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు త్వరలోనే గద్దె దింపుతారని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప హెచ్చరించారు. పెద్దాపురంలో గురువారం జరిగిన "ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ పాలనలో నిత్యావసరాల ధరలు, విద్యుత్, ఆర్టీసీ చార్జీలు ఆకాశాన్ని అంటాయని, ధరల నియంత్రణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.



LISTEN

పెద్దాపురంలో జరిగిన "ఇదేమీ ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చినరాజప్ప, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆరిఫ్ అలీ తదితరులు

## రామవరంలో పుంజుకుంటున్న టిడిపి వైసిపి నుంచి టిడిపిలోకి చేరికలు

జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ బలం పుంజుకుంటుంది. దానికి నిదర్శనం పలువురు వైసిపి నుండి జ్యోతుల నెహ్రూ నాయకత్వంలో పనిచేయడానికి తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసిపి మండల యువజన విభాగం అధ్యక్షులుగా పనిచేసిన అడబాల పెదబాబు ఆధ్వర్యంలో దాదాపు 60 మంది టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో 18 వందల మెజార్టీ రావడంలో కీలకపాత్ర వహించి ఎంతో కష్టపడ్డా అధికారం వచ్చిన తర్వాత తగిన గుర్తింపు లేకపోవడంతో పార్టీ మారుతున్నట్లు తెలిపారు.

శాంతి ఎక్కడ

### నిరుత్సాహంలో వైసిపి క్యాడర్

రామవరంలో కార్యకర్తలు పట్టించుకునే నాథుడులేడు. క్యాడర్ నిరుత్సాహంగా ఉందని, ఇద్దరి ముగ్గురు పెత్తనంతో కార్యకర్తలకు గుర్తింపు లేకుండా పోయిందని అందుకే జ్యోతుల నాయకత్వంలో పని చేయడానికి టిడిపిలో చేరడం జరిగిందని పెదబాబు అన్నారు.

ఆరోపణ

## పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో రూ.25 కోట్ల అవినీతికి పాల్పడ్డారు

పేదలకిచ్చిన ఇండ్ల స్థలాల్లో స్థానిక ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్రప్రసాద్ రూ.25 కోట్ల అవినీతికి పాల్పడ్డారు ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల రాజా ఆరోపించారు. ఏలేశ్వరం మండలం ఎర్రవరంలో పేదలకిచ్చిన ఇళ్ల స్థలాలును ఆయన టీడీపీ శ్రేణులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముంపు ప్రాంతంలో స్థలాలివ్వడంతో నిరూపయోగంగా ఉన్నాయన్నారు. స్థలాలు తక్కువ ధరకు కొని, ఎక్కువ ధరకు బిల్లులు పెట్టుకొని కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేను విచారించాలని రాజా డిమాండ్ చేశారు.



LISTEN

జగ్గంపేట మండలం రామవరంలో వైసిపి నుంది తెలుగుదేశం పార్టీలో చేరిన పలువురిని టిడిపి కండువాలు కప్పి జ్యోతుల నెహ్రూ సాదరంగా ఆహ్వానించారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



అవినీతిపై పెట్టిన శ్రద్ధ జగన్ ప్రభుత్వం అభివృద్ధిపై పెట్టలేదు. నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగి, సామాన్యుడు ఇబ్బందుల్లో ఉన్నా పట్టించుకునే నాథుడు లేదు.

- గద్దె రామ్మోహన్, ఎమ్మెల్యే

# రోడ్డు ప్రమాద మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలి: వర్ల కుమార్ రాజా

ఆందోళన

పొట్ట చేతపట్టుకుని కూలి పనికి వెళు న్న వ్యక్తిని ట్రాక్టర్‌తో గుద్ది చంపిన వారికి పోలీసులు కొమ్ముకాస్తూ కాపాడాలని చూడటం దుర్మార్గమని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌చార్జి వర్ల కుమార్ రాజా విమర్శించారు. పామర్రు మండలం రాపర్ల అడ్డరోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వెంగల బెంజమెన్ కుటుంబానికి కుమార్ రాజా అండగా నిలిచారు. గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన బెంజమెన్ తన బైకుపై చల్లపల్లి వైపు వెళ్తుండగా, రాపర్ల అడ్డరోడ్డు నుంచి వేగంగా వస్తున్న ట్రాక్టర్ బలంగా ఢీకొంది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న బెంజమెన్ కుటుంబ సభ్యులు ఘటనా స్థలంలో మృతదేహం వద్ద రోదిస్తూ తమకు న్యాయం చేయాలని కోరుతూ రోడ్డుపై బైఠాయించారు. అదే సమయంలో టీడీపీ కార్యకర్త ఇంట్లో శుభకార్యానికి వెళ్తున్న కుమార్ రాజా రాపర్ల అడ్డరోడ్డు వద్ద జనం గుమిగూడి ఉండటాన్ని చూసి ఘటనాస్థలానికి వెళ్లి ఆరా తీశారు. విషయం తెలుసుకుని బాధిత కుటుంబానికి జరిగిన అన్యాయంపై చలించిపోయి ఆయన కూడా ధర్నాకు దిగారు.

ఆవేదన

## పామర్రు-చల్లపల్లి హైవే దిగ్బంధం

పామర్రు-చల్లపల్లి హైవేను దిగ్బంధం చేశారు. అధికార పార్టీ నాయకుల అండ చూసుకుని పోలీసులు హంతకులకు అండగా నిలుస్తూ బాధితులకు అన్యాయం చేస్తున్నారని కుమార్ రాజా మండిపడ్డారు.



LISTEN

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన బెంజమెన్ కుటుంబ సభ్యులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ పామర్రు-చల్లపల్లి హైవేపై ధర్నా చేస్తున్న టిడిపి నియోజకవర్గ నాయకులు వర్ల కుమార్ రాజా తదితరులు




LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మైలవరం నియోజకవర్గంలోని రెడ్డిగూడెం మండలం అన్నేరావు పేటలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి దేవినేని ఉమా

మండిపాటు

## రాష్ట్ర ఆర్థిక స్థితిపై కేంద్ర వ్యాఖ్యలకు జగన్ సిగ్గుపడాలి

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కేంద్రం చేసిన వ్యాఖ్యలకు జగన్ సిగ్గుపడాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గన్నే వెంకట నారాయణ ప్రసాద్ అన్నారు. విజయవాడలోని పార్టీ కార్యాల యంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిన జగన్‌కు కేంద్ర ప్రభుత్వం కూడా పరోక్షంగా చురకలు వేసిందని, చేతకాని పాలనపై సిగ్గుపడాలన్నారు. అభివృద్ధి లేదు, సంపద సృష్టించడం చేతకాదు, అప్పులతో కాలం గడుపుతున్న ముఖ్యమంత్రి భారత దేశంలోనే జగన్ మొదటి స్థానంలో ఉంటారన్నారు. ఇసుక, మైనింగ్ ద్వారా వైసిపి నేతలు దోచుకు తింటున్నారని మండిపడ్డారు. తెచ్చిన అప్పు ఎంత, ఖర్చు పెట్టింది ఎంత, దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఒకే పథకానికి పలుమార్లు బటన్ నొక్కే కార్యక్రమం పెట్టి ప్రకటనలకు, సభలకు ప్రజాధనాన్ని ఖర్చుపెట్టి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేశారని మండిపడ్డారు. జగన్‌కు ఫొటోల పిచ్చి, రంగుల పిచ్చి, ప్రచారాల పిచ్చి ఎక్కువైందన్నారు. 2014లో రాష్ట్రం విడిపోయి లోటు బడ్జెట్లో ఉన్నప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక కూడా ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఇచ్చారన్నారు.

సంక్షిప్తం

పర్యటన

## పత్తికొండలో పర్యటించిన టిడిపి నేతలు

పత్తికొండ టౌన్‌లోని 15, 16 వార్డుల్లో గురువారం టిడిపి నేతలు పర్యటించారు. ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. రోడ్ల పరిస్థితి, నిత్యావసర ధరలు, ఇసుక మాఫియా, నిరుద్యోగ సమస్య, కరెంట్ బిల్లులు, రైతులకు గిట్టుబాటు ధరలపై టిడిపి నేత శ్యాంకుమార్ మండిపడ్డారు. ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు.వచ్చే ఎన్నికల్లో వైసిపికి ప్రజలే తగ్గిన బుద్ధి చెబుతారని, టిడిపిని గెలిపిస్తారన్నారు.

పోరాటం

## విస్సన్నపేటలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా టిడిపి తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి శావల్ దేవదత్, క్లస్టర్ ఇన్‌చార్జి నెక్కళపు శ్రీనివాసరావు గురువారం స్థానిక విస్సన్నపేటలోని 175వ బూత్‌లో పర్యటించారు. ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే దుష్టపాలన పోతుందని, అధైర్య పడొద్దని, మంచి రోజులు వస్తాయని చెప్పారు.టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం

## సీఎం జగన్‌ను సాగనంపే కాలం దగ్గరే ఉంది

ప్రజలను ఇక్కట్లపాలు చేస్తూ, వేధింపులకు గురిచేస్తున్న సీఎం జగన్‌ను సాగనంపే కాలం ఆసన్నమైందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని పెదపట్నంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సీఎం జగన్ రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తుఫాను వల్ల నష్టపోయిన పంటకు నష్టపరిహారం చెల్లించాలన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

ప్రభుత్వ తీరుపై ప్రజలు విసుగెత్తారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు ఇవ్వకుండా వివక్ష చూపిన ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ప్రభుత్వానికి చరమగీతం తప్పదు.

– గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే



స్పందించండి

పిలుపు

## ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని మూడో వార్డులో టిడిపి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త కందుల రామిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను అందరూ ప్రతిఘటించాలని వివరించారు.

ఇదేం చోద్యం

## సీఎం బర్త్‌డేకు కోట్లల్లో డబ్బు వసూలు

ప్రకాశం జిల్లా, గుడ్లూరులోని రావూరులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి బుధవారం జరిగింది. పార్టీ నేతలు రచ్చబండ నిర్వహించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలపై కరపత్రాలు పంచారు. మండల అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు మాట్లాడుతూ సీఎం పుట్టినరోజుకు అనేక సంస్థలు, వ్యక్తులను కోట్లు వసూలు చేశారన్నారు.

ఆశాభావం

## వచ్చే ఎన్నికల్లో టిడిపిదే ఘనవిజయం

గిద్దలూరు టిడిపి ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అర్ధవీడు మండలం యాచవరం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. అర్ధవీడు మండలం పోతురాజుటూరు గ్రామానికి చెందిన 10 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. 2024లో టిడిపిదే విజయమని అన్నారు.



LISTEN

మార్కాపురం పట్టణం, 3వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. టిడిపి నేతలు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచారు.

# అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పాలి: కురుగొండ్ల

పిలుపు

పాదయాత్ర చేసి అబద్ధాలు చెప్పి అధికారంలోని వచ్చిన జగన్ ప్రభుత్వానికి ప్రజలు చరమగీతం పాడాలని వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. బుధవారం వర్లకొండ, టీపినాపిలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి, అరాచక పాలన సాగుతోందన్నారు. చంద్రబాబు నాయుడు ఎంతో దూరదృష్టితో రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని, ఆయన హయాంలో ఐటీ రంగం అభివృద్ధి చెందిదన్నారు. దీంతో నేడు గ్రామాల్లో యువత సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేసుకుంటు ఎంతో అభివృద్ధి సాధించారని తెలిపారు. జనవరి 2వ తేదీ నుంచి చంద్రబాబు నాయుడు మళ్లీ ముఖ్యంత్రి కావడమే లక్ష్యంగా పల్లెబాట కార్యక్రమం సాగుతుందని తెలిపారు. మళ్లీ రాష్ట్రానికి మంచి రోజులు రావాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. అక్రమ గ్రావెల్, ఇసుక, భూమాఫియా, కక్షసాధింపు చర్యలతో రాష్ట్ర భవిష్యత్ ప్రమాదంలోకి నెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు నాయుడు, తిరుపతి పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షుడు కొండ్లపూడి రాఘవరెడ్డి, జగదల్ నాయుడు, చంద్రయ్యనాయుడు, సుధాకర్‌రెడ్డి, బొల్లినేని ఆంజనేయులు నాయుడు, సోమయ్య, చల్లా విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన

## రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోతోంది

ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానన్న జగన్ మాట తప్పారని కురుగొండ్ల విమర్శించారు. సంక్షేమ పాలన చేస్తున్నామని చెబుతున్న వైసిపి రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోతున్న విషయం తెలియదా అని రామకృష్ణ ప్రశ్నించారు.



LISTEN

మార్కపురం పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గురువారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. ఆయన ప్రజాసమస్యలను అడిగి రాసుకున్నారు.

## ఆక్వా రైతులు అప్పులపాలై తీవ్రంగా నష్టపోయారు

ఇందుకూరుపేట మండలం గంగట్నం పంచాయితీ తంగిరిరాల వారి కండ్రిగ గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో కోవూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పోలందినేష్ రెడ్డి పాల్గొన్నారు. ఇందుకూరుపేట మండలం ఆక్వా రంగానికి పెట్టింది పేరని, ఆక్వారంగాన్ని నమ్ముకుని రైతులు గతంలో అభివృద్ధి చెందారన్నారు. జిల్లాకే ఆదర్శంగా ఉండేవారని గత నాలుగేళ్ల పాలనలో ఆక్వా రైతు అప్పులపాలై పూర్తిగా నష్టపోయారని, వీరి బాధలు వినే పరిస్థితుల్లో ఎమ్మెల్యే కానీ ప్రభుత్వం కానీ లేకపోవడం శోచనీయమని దినేష్ రెడ్డి తెలిపారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్ పాలనలో అభివృద్ధి అంతా శూన్యం. సంక్షేమ పథకాల పేరుచెప్పి దోచుకు తింటున్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి.

- దొమ్మలపాటి రమేష్, టిడిపి మదనపల్లె ఇన్‌చార్జి



## సంక్షిప్తంగా

సమరం

### కొత్తసంగటి పల్లెలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం గురువారం కడప జిల్లా కొత్త సంగటి పల్లె గ్రామంలో జరిగింది. టీడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. అంతకుముందు టిడిపి వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సత్కారం

### క్రిస్టియన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడికి సన్మానం

క్రిస్టియన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పెనుకొండ పట్టణానికి చెందిన ఆండ్రూస్‌ను గురువారం ఘనంగా సత్కరించారు. టిడిపి శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు, టిడిపి పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి బీకే పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరై ఆండ్రూస్‌ను సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు రవిశంకర్, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పోరాటం

### ఎమ్మిగనూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'లో భాగంగా మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీవీ జయనాగేశ్వరరెడ్డి ఎమ్మిగనూరు నియోజకవర్గం దైవందిన్నె గ్రామంలో పర్యటించారు. తొలుత కార్యకర్తలతో కలిసి టిడిపి జెండావిష్కరణ చేసి మాజీమంత్రి బీవీ మోహన్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళు లర్పించారు. ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి వైసిపి పాలకు చరమగీతం పాడాలన్నారు.



LISTEN

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండలం పులగంపల్లి పంచాయతీలో పర్యటిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు

పర్యటన

### రాయచోటిలో ఇంటింటికీ టిడిపి నేతల ప్రచారం

టిడిపి రాయచోటి నియోజకవర్గ ఇన్‌చార్జి రమేష్‌రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక సంబేపల్లి మండలం ప్రకాష్ నగర్ కాలనీలో గురువారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం జరిగింది. టిడిపి నాయకుడు చిన్న రెడ్డయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు తోక వెంకటరమణ, యూనిట్ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి సుబ్బరాజు యాదవ్, మాజీ ఎంపీటీసీ భాస్కర్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, సుబ్బారెడ్డి, పీఎం వెంకటరమణ, హరి, నాగరాజు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# పడిపోయిన ఎండుమిర్చి ధర ఇబ్బందుల్లో అన్నదాత

*రెండు రోజుల్లోనే క్వింటాకు రూ.7వేలకు పడిపోయిన ధర క్రమంగా తగ్గుముఖమే*

ఎండు మిర్చి ధర రెండు రోజుల్లోనే క్వింటాకు రూ.7 వేలకు పడిపోయింది. ఆది, సోమవారాల్లో రూ.31 వేలు పలక డంతో రైతులు ఎంతో సంతోషించారు. ఆ మరుసటి రోజే మంగళ వారం ధర రూ.27వేలకు పడిపోయింది. బుధవారం నాటికి మరింతగా దిగజారి రూ.24,799కు పడిపోవడంతో రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. మధ్యస్థ ధర కూడా క్వింటాకు రూ.13,209, కనీస ధర మరీ ఘోరంగా రూ.4,209కు పడిపోయింది. ఎండుమిర్చి నాణ్యత లేకపోవడం వల్లనే ధర తగ్గుతోందని అధికారులు చెబుతుండగా రైతులు మాత్రం వ్యాపారులు సిండికేటుగా మారి ధర తగ్గిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఎండుమిర్చితోపాటు వేరుశెనగ కాయలను విక్రయానికి తెచ్చిన రైతుల పరిస్థితి కూడా ఘోరంగా తయారైంది. మంగళవారం క్వింటా వేరుశెనగ కాయల ధర రూ.8,400కు పెరగగా బుధవారం రూ.400 తగ్గిపోయింది. మధ్యస్థ ధర రూ.619, కనిష్ట ధర రూ.5,689కు పడిపోయింది. మొక్కజొన్నల ధర మాత్రం ఆశాజనకంగా ఉండటంతో రైతులు కొంత ఊరట చెందారు.

కాస్త ఊరట

### ఉల్లి ధరలతో ఉపశమనం

నిన్నమొన్నటి దాకా క్వింటా ఉల్లిగడ్డలు రూ.400 మాత్రమే పలికాయి. బుధవారం కనీస ధర రూ.899 దక్కింది. మధ్యస్థ ధర రూ.1,317, గరిష్టంగా రూ.1719 రైతులకు చేరడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



LISTEN

శ్రీశైలంలో దుకాణాల తొలగింపు ప్రాంతాన్ని పరిశీలించి బాధితులను పరామర్శిస్తున్న టిడిపి నేత బుడ్డా రాజశేఖరరెడ్డి

చైతన్యరథం
https://www.telugudesam.org/

అరాచకాలకు అడ్డాగా వైసిపి పాలన మారింది. ఇసుక మాఫియా, ల్యాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా, కక్ష సాధింపు చర్యలతో రాష్ట్ర భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టారు.
– పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎమ్మెల్యే





LISTEN

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి విజయనగరం జిల్లా పర్యటనకు వచ్చిన చంద్రబాబుకు విశాఖ విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది.

స్వాగతం

## చంద్రబాబుకు ఘన స్వాగతం

టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు విజయనగరం గురువారం పర్యటన నేపథ్యంలో ఆయనకి స్వాగతం పలకడానికి భారీ ఫ్లెక్సీలు వెలిశాయి. విజయనగరం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో నేడు పాల్గొనున్నారు. భోగాపురం, డెంకాడ, పూసపాటిరేగ జాతీయ రహదారిపై ఫ్లెక్సీలతో నాయకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు.



పిలుపు

## పాలన చేతగాని జగన్ ప్రభుత్వాన్ని సాగనంపండి

కౌతాళం మండలంలోని ఎరిగేరి గ్రామంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ వెంకటపతి రాజు ఆధ్వర్యంలో టిడిపి ఇంచార్జీ తిక్కారెడ్డి తనయుడు తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి వైసిపి ప్రభుత్వంతో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి ఇదేం ఖర్మ కార్యక్రమం కరపత్రాలను అందజేసి, వైసిపి ప్రభుత్వ మోసాలను వివరించారు. ఈ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన చేతగాని జగన్ ప్రభుత్వాన్ని సాగనంపండని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో టిడిపిని ఆదరించాలని, మళ్లీ చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెన్నబసప్ప గౌడ్, రాజాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాభావం

# ఏపిలో ఇప్పుడు ఎన్నికలు వచ్చినా టిడిపి సిద్ధం

175కు 175 స్థానాలు గెలుచుకుంటుంది
మీడియాతో బుద్దావెంకన్న

ఇప్పటికిప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు వచ్చినా పోటీకి టిడిపి సిద్ధమని ఉత్తరాంధ్ర ఇన్‌చార్జీ బుద్ధ వెంకన్న అన్నారు. గురువారం చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు విశాఖ ఎయిర్ పోర్టుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ 175 స్థానాలకు 175 సీట్లు టిడిపి గెలుచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అది పులివెందుల నుంచే మొదలవుతుందన్నారు. చంద్రబాబు పర్యటనలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, విజయనగరం జిల్లా దద్దరిల్లేలా చంద్రబాబు పర్యటన సాగబోతోందన్నారు. జగన్ ప్రభుత్వానికి పతనం మొదలైందని బుద్దా వెంకన్న అన్నారు. కాగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజయనగరం జిల్లా పర్యటన విజయవంతం చేసేందుకు పార్వతీపురం మన్యం జిల్లా టిడిపి నేతలు కసరత్తు చేస్తున్నారు. భారీ సంఖ్యలో ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గాల వర్గీగా పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందర్నీ సమాయత్తం చేస్తున్నారు. నేటి నుంచి 24వ తేదీ వరకూ మూడు రోజుల పాటు రాజాం, బొబ్బిలి, విజయనగరం నియోజకవర్గాల్లో చంద్రబాబు పర్యటనను జయప్రదం చేసేందుకు వార్డు స్థాయి నుంచి జిల్లా స్థాయి నాయకులు నూతనోత్సహంతో పనిచేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా నియోజకవర్గ టిడిపి శ్రేణులు రూపకల్పన చేసుకుంటున్నారు.

వలసలు

## టిడిపిలోకి 10 కుటుంబాలు

గిద్దలూరు టిడిపి ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి బుధవారం అర్ధవీడు మండలం యాచవరం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో పాల్గొంటున్న సమయంలో అర్ధవీడు మండలం పోతురాజుటూరు గ్రామానికి చెందిన 10 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి టిడిపి కండువా కప్పుకున్నాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. 2024లో తెలుగుదేశం పార్టీ దే విజయమని అన్నారు.

# చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు తరలివెళ్లిన తమ్ముళ్లు

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు గురువారం శ్రీకాకుళం జిల్లా పర్యటనకు రావడంతో ఎయిర్‌పోర్ట్‌లో ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు నక్కపల్లి , ఎస్ రాయవరం మండలాల నుంచి టిడిపి నాయకులు తరలి వెళ్లారు. టీడీపీ నేతలు కొప్పిశెట్టి వెంకటేష్, లాలం కాశీనాయుడు, వైబోయిన రమణ, గింజాల లక్ష్మణరావు తదితరులు మాజీ ఎమ్మెల్యే అనిత సూచనల మేరకు ఎయిర్ పోర్ట్‌కు తరలి వెళ్లారు. వైసిపి పాలనతో విసిగిపోయిన రాష్ట్ర ప్రజానీకానికి చంద్రబాబు పర్యటన కొత్త ఊపు తీసుకొస్తుంది.



LISTEN

చంద్రబాబు శ్రీకాకుళం పర్యటన సందర్భంగా తెలుగు తమ్ముళ్లు స్వాగతం ఏర్పాట్లు ఘనంగా చేశారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1902



మాజీ ప్రధాని చరణ్ సింగ్ జయంతి. దీనిని పురస్కరించుకొని జాతీయ రైతు దినోత్సవం జరుపుకుంటారు.

వసంతాల తెలుగుదేశం

# చైతన్యరథం

శుక్రవారం, 23 డిసెంబర్ 2022

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



రాయలసీమ కరువు బాధితులను అదుకునే కార్యక్రమంలో భాగంగా జోలెపట్టి విరాళాలు సేకరిస్తున్న ఎన్‌టిఆర్

## జగన్ సర్కార్ కేంద్రం పరోక్ష చురకలు

రాయితీలు, ఉచితాలు సందర్భోచితంగా ఉండాలి, ఒకవేళ బడ్జెట్‌లో వాటిని పెడితే తగిన విధంగా ఏర్పాటు చేసుకోవాలి, మీకు ఆదాయం ఉంటే డబ్బులు ఇవ్వొచ్చు, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాజ్యసభలో అన్న మాటలు ప్రతి రాష్ట్ర ప్రభుత్వానికి శిరోధార్యం. ప్రధానమంత్రి కూడా ఇటీవల ఇదే ఉచితలాపై హితోక్తులు చెప్పారు. ఉచితాలపై ఇష్టానుసారంగా ఖర్చు చేస్తున్న ఒక రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు సమయానికి జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి వచ్చిందని ఆర్థిక మంత్రి అంటూ ఆ రాష్ట్రం పేరు చెప్పకపోయినప్పటికీ, అది పరోక్షంగా ఏపీకి ఉద్దేశించినట్టిదేనని చెప్పవచ్చు. బటన్‌ల మీద బటన్‌లు నొక్కి ఖజానా ఖాళీ చేసిన జగన్ సర్కార్ ప్రతి నెలా ఉద్యోగులకు జీతాలు ఆలస్యంగా ఇస్తున్నది. దానిపై ఉద్యోగ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం వ్యక్తం చేయటమే కాకుండా జనవరి నెల నుంచి ఉద్యమిస్తామని హెచ్చరిక చేశాయి. ఆర్థిక మంత్రి మాటలను సునిశితంగా పరిశీలిస్తే జగన్ అందుకు పూర్తిగా భిన్నంగా వ్యవహరిస్తున్నారు. వైద్యం విషయానికొస్తే వందలకు వందలు రోగాలు ఆరోగ్యశ్రీలో చేరుస్తున్నారు. రోగాలు వచ్చినోళ్ళు ఆసుపత్రికి వెళ్తే బాకాయిలు చెల్లించని కారణంగా చికిత్స చేయడానికి ఆసుపత్రులు నిరాకరిస్తున్నాయి. అయినా జగన్ సర్కార్ ఆ బకాయిలను చెల్లించడంలో ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదు. రైతులను ఆదుకోవాల్సింది పోయి స్మార్ట్ మీటర్ల పేరుతో వారు సేద్యానికి వాడే నీటికి లెక్కలు కట్టి ముక్కు పిండి వసూలు చేస్తుంది జగన్ సర్కార్. తుపాను వల్ల నష్టపోయిన రైతులకు సాయం కూడా అందించలేదు.

## ప్రజల సొమ్ముతో జగన్ పుట్టినరోజు

సీఎం జగన్ పుట్టినరోజుకు చాలా మంది పేజీలకు పేజీలు ప్రకటనలు ఇవ్వడం బాగానే ఉంది. వారికి జరిగిన లబ్ధికి కృతజ్ఞతగా ప్రకటనలు ఇచ్చుకోవడంలో తప్పులేదు. కానీ, ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన ప్రభుత్వ సంస్థలు జగన్ సొంత మీడియాకు ప్రకటనలు ఇచ్చి కోట్లు సమర్పించుకోవడం ఏ మాత్రం సమర్థనీయంగా లేదు. గతంలో ఏ ప్రభుత్వంలోనూ ఇలా జరగలేదు. అసలు ఇలా ప్రకటనలు ఇచ్చే అధికారం వారికి ఎవరిచ్చారు. ఈ మాట అడుగుతారనే కాబోలు అందులోనూ కొన్ని జాగ్రత్తలు తీసుకున్నారు ఆ ప్రకటనలలో తమ శాఖల ఘనకార్యాలను రాసుకొచ్చారు. ఇన్ని తెలివితేటలున్న వీరికి ప్రజాధనం దుర్వినియోగం చేయకూడదన్న విషయం తెలియదంటే నమ్మాలా?

## తెలంగాణలో పూర్వ వైభవం దిశగా తెలుగుదేశం




శ్రీనివాస ప్రసాద్

తెలుగురాష్ట్రాలు రెండింటిలో తెలుగుదేశం పార్టీ పునః వైభవాన్ని పొందే సంకేతాలు బలంగా కనిపిస్తున్నాయి. రాష్ట్రవిభజన అనంతరం తెలంగాణలో టిడిపి క్రమేపీ ప్రాతినిధ్యం కోల్పోయింది. సాంకేతికంగా ప్రాతినిధ్యం లేకపోయినప్పటికీ క్షేత్రస్థాయిలో పార్టీ బలంగానే వున్నది. తెలంగాణ బిసి వర్గాలలో టిడిపి పట్ల వున్న ఆదరాభిమానాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, తాజాగా ఖమ్మం లో నిర్వహించిన సభకు హాజరైన జనసందోహం ఈ విషయాన్ని స్పష్టం



చేస్తోంది. రాష్ట్ర విభజన అనంతరం టిడిపి తెలంగాణలో 15 అసెంబ్లీ స్థానాలు గెలుచుకుంది. వారంతా చెట్టుకొకరు, పుట్టకొకరు చందాన వేర్వేరు పార్టీలలో చేరిపోయారు. 2018 ఎన్నికలలో విజయం సాధించిన ఇరువురిదీ అదే బాట. తాజా సర్వేల ప్రకారం తెలంగాణలో టిడిపి 30 నుంచి 40 అసెంబ్లీ స్థానాలలో గెలుపోటములు నిర్ణయిస్తుంచే స్థాయిలో వుంది. రానున్న ఎన్నికలలో దానిని అనువుగా మలుచుకునేందుకు చంద్రబాబు వ్యూహ రచన చేస్తున్నారు. తెలంగాణలో పార్టీ అధ్యక్షునిగా బిసి వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌ను నియమించారు. సామాజికవర్గ బలంతో పాటు ఆర్థికంగా బలీయమైన వ్యక్తి కావటంతో కాసాని దూసుకుపోతున్నారు. ప్రధానంగా బిసివర్గాలు 1983 నాటి రోజులను గుర్తు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి హనుమంతరావు గురువారం చేసిన వ్యాఖ్యలు పరిగణలోకి తీసుకోవాలి. టిడిపి అధ్యక్ష పదవి బిసి అయిన కాసాని జ్ఞానేశ్వర్‌కు ఇచ్చారు. ఖమ్మం సభ తర్వాత తెలంగాణ వ్యాప్తంగా టిడిపి మళ్లీ క్రియాశీలం అవుతుంది. కాంగ్రెస్ అప్రమత్తంగా వుండాలి అని హనుమంతరావు వంటి సీనియర్ నాయకుడు వ్యాఖ్యానించారంటే టిడిపి శరవేగంగా పుంజుకోగలదనేది స్పష్టమవుతోంది.

WATCH

LISTEN

# ప్రజావాణి

చైతన్యరథం

హోంమంత్రిగా మహిళ ఉండి ఏం లాభం? అఘాయిత్యాలు పెరిగాయి. బాలికలకు, మహిళలకు రక్షణ లేకుండా పోయింది. సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. -వి.అనిత, తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు



https://www.telugudesam.org/

## ఏమన్నారంటే



### పరిపాలనంటే కబ్జా చేయడం కాదు జగన్: సయ్యద్ రఫీ

పాలనంటే కబ్జా చేయడం అనే కొత్త దందాకు జగన్‌కు తెర లేపారని టీడీపి అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ అన్నారు. పన్నులు కట్టకపోతే స్థలాలు కబ్జా చేయడమేంటని ప్రశ్నించారు. అన్నా క్యాంటీన్లు మూసేసి, సచివాలయాలు కట్టారు తిరిగి సచివాలయాల కోసం ప్రైవేట్ స్థలాలు కబ్జా చేయడమేమిటని ధ్వజమెత్తారు. యజమానులకు నోటీసులు ఇవ్వకుండా, కనిపించిన స్థలాన్నల్లా కబ్జాచేస్తామంటే ప్రజలుచూస్తూ ఊరుకుంటారా? అని అన్నారు. కనిపించిన ఖాళీ స్థలాలన్నీ కబ్జా చేయాలనే ఆలోచన సిఎం విరమించుకోవాలి. లేకుంటే ప్రజలు ఆయన్ని, ఆయన ప్రభుత్వాన్ని పాతరేయడం ఖాయమన్నారు.



### రైతు మెడలకు ఉరితాళ్లు బిగిస్తున్న జగన్: జి.వి.రెడ్డి

రైతులమోటార్లకు మీటర్లు బిగించే నెపంతో జగన్ వారిమెడలకు ఉరితాళ్లు బిగిస్తున్నాడని టీడీపీ జాతీయ అధికారప్రతినిధి జీ.వీ.రెడ్డి తెలిపారు. ఈ వ్యవహారంలో టెండర్ నిబంధనలు మార్చిమరీ, తన బంధువు సంస్థ అయిన షిర్డీసాయి ఎలక్ట్రికల్స్‌కు మేలుచేయడానికి రైతులసొమ్ము దోచిపెడుతున్నాడన్నారు. ఒక్కో స్మార్ట్ మీటర్ బిగింపు, నిర్వహణకు రూ.7 నుంచి రూ.8వందలు అవుతుంటే, రూ.12వేలని చెప్పడం దోపిడీ కాదా? టెండర్ నిబంధనల్లో మార్పులతో ప్రభుత్వం రూ.5వేలకోట్ల దోపిడీకి సిద్ధమైందన్నారు. రైతుల్ని దోచుకునేలా ప్రభుత్వం మీటర్లు బిగించేచర్యలకు పాల్పడితే, న్యాయస్థానాల ద్వారా పాలకులు దోపిడీని అడ్డుకుంటామన్నారు.



### ఆంధ్రాలో రౌడీల పాలన నడుస్తోంది: ఆలపాటి

ఆంధ్రప్రదేశ్‌లో రౌడీలపాలన కొనసాగుతున్నదని మాజీ మంత్రి ఆలపాటి రాజా అన్నారు. ఇందుకు నిదర్శనం మాచర్ల ఘటన అన్నారు. ప్రతిపక్షాలపై దాడి చేసేందుకు, ప్రజావాణిని అణచివేసేందుకు ప్రభుత్వం పోలీసు వ్యవస్థని వాడుకుంటోందన్నారు. పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉంటే ప్రతిపక్షం నిర్వహించే కార్యక్రమాల వద్దకు అధికార పార్టీ నేతలు ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. పోలీసుల సమక్షంలోనే టీడీపీ నేతల ఇళ్లకు నిప్పు పెట్టారన్నారు. పోలీసుల మెతక వైఖరి కారణంగానే ముద్దాయిలు విచ్చలవిడిగా వీధుల్లో తిరుగుతున్నారని ఆలపాటి రాజా పేర్కొన్నారు. పల్నాడు ఎస్పీ ఫ్యాక్షనిస్టులాగా వ్యవహరిస్తున్నారన్నారు.



### సిఎం జగన్ బలిజ ద్రోహి: మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ

సిఎం జగన్మోహన్‌రెడ్డి బలిజల ద్రోహి అని టీడీపీ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ టిడిపి కల్పించిన 5 శాతం రిజర్వేషన్లను జగన్ సర్కార్ రద్దు చేసిందన్నారు. అగ్రవర్ణ పేదలకు కేంద్రం 10 శాతం రిజ్వేషన్లు కల్పించిందని తెలిపారు. కేంద్రం కల్పించిన 10శాతం రిజర్వేషన్‌లలో 5శాతం టిడిపి కల్పించిందని గుర్తుచేశారు. కాపు కార్పొరేషన్‌కు సీఎం ఇప్పటి వరకు రూపాయి నిధులు విడుదల చేయలేదని మండిపడ్డారు. తిరుపతి బలిజ భవన్ వైసీపీ ప్రభుత్వంలో కబ్జాకు గురైందని, బలిజ భవన్ భూమి కబ్జాలో స్థానిక వైసీపీ నేతల హస్తం ఉందని ఆరోపించారు.

## ఇదేం ఖర్మ



LISTEN

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ తరహా సౌకర్యాలు ఇదీ జగన్ మాట. ఇదంతా మాటలకే పరిమితం. పాఠశాలలకు, నాడు నేడు మరి హాస్టళ్లకు అదేం లేదు




LISTEN

ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా, జీవన విధానాలపై సూచనలు అందిస్తున్న న్యూట్రీఫుల్ యాప్‌ను వాట్సప్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

# ప్రమాదపు అంచుల్లో విద్యార్థులు బస్సుల్లో వేలాడుతూ ప్రయాణం

## ఆవేదన



విజయవాడలో కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఎక్కువ శాతం ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేస్తారు. అయితే కళాశాలలకు నిర్ణీత సమయానికి వెళ్లాలని పరిమితి మించిన కూడా బస్సుల్లో వేలాడుతూ ప్రయాణం చేసి తమ జీవితాలను ప్రమాదపు అంచుల్లోకి తీసుకువెళ్తున్నారు. తల్లిదండ్రులు ఎంతో ఆశతో ఉన్నత చదువులు చదవాలని కళాశాలలకు పంపిస్తే విద్యార్థులు ఇలా బస్సులలో వేలాడుతూ ప్రయాణించడం సబబు కాదని ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. అయితే విద్యార్థులు మాత్రం సరైన సమయానికి బస్సులు రావడం లేదని వాపోతున్నారు. ముఖ్యంగా సింగ్‌నగర్, విజయవాడ రూరల్ ప్రాంతాల్లో సరైన సమయానికి బస్సులు రావడం లేదని ఉన్న ఒకటి రెండు బస్సుల్లోనే వేలాడుతూ వెళ్ళాల్సి వస్తుందని వాపోతున్నారు. ఉదయం, సాయంత్రం ఎక్కువ సిటీ సర్వీసులు నడపాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ప్రభుత్వం స్పందించి ఈ సమస్యను తీర్చాలని కోరుకుంటున్నారు.



# యువత

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఆటోమేషన్, రోబోటిక్స్‌పైన పట్టు సాధిస్తే భవిష్యత్తు వారిదే. రోబోటిక్స్ ఇంజినీరింగ్ ప్రపంచంలోనే హైఎండ్ జాబ్‌గా ఉండబోతుంది. టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకు వెళ్లే యువతకు చక్కటి ఉద్యోగ అవకాశాలుంటాయి.

హెల్ప్ డెస్క్

## షార్ట్ హెయిర్‌తో అదిరేటి స్టైల్స్



ఆడవాళ్ళ అందాన్ని జుట్టు మరింత పెంచేస్తుంది. అయితే అందరి ఇష్టాయిష్టాలు వేర్వేరుగా ఉంటాయి. అందరికీ ఒకటే నచ్చక్కర్లేదు. స్ట్రెయిట్ హెయిర్ ఉన్నవారు అందంగా కనబడాలంటే ఓపెన్ హెయిర్ బాగుంటుంది. స్ట్రెయిట్ హెయిర్ లుక్ మిమ్మల్ని అందంగా మార్చేస్తుంది. దీని మీద మీరు కొంచెం జ్యూలరీ పెట్టుకుంటే చాలా బాగుంటారు. కాబట్టి ఓపెన్ స్ట్రెట్ హెయిర్‌ని మీరు వేసుకోండి. ఇది మీకు బాగా సెట్ అవుతుంది. అలానే మీ హెయిర్ స్టైల్‌ని చూసి అంతా బాగుంది అని అంటారు.

## మ్యాచింగ్ కలర్స్, లుక్స్ అదుర్స్

మీ స్నేహితురాలు వేసుకున్న ఎరుపు రంగు డ్రెస వావ్ అనిపించేలా ఉండొచ్చు అలాగని మీరూ ఆ రంగునే ఎంచుకుంటే పొరపాటు ఎందుకంటే శరీర ఛాయను బట్టి దుస్తుల రంగుల్ని ప్రయత్నించినప్పుడే అందంగా, ఆకట్టుకునేలా కనిపిస్తారు. మీరు తెలుపు, పసిడి ఛాయ అయితే మీకు ముదురు రంగులు అంటే నీలం, ఆకుపచ్చ, డార్క్‌రెడ్ చక్కగా నప్పుతాయి. మెరిసే షిమ్మర్ దుస్తులూ బాగుంటాయి. వాటికి జతగా లేత గులాబీ రంగు లిప్‌స్టిక్, దానిపైకి గ్లిట్టర్ జెల్ ప్రయత్నిస్తే.. మీకిక తిరుగుండదు. చామనఛాయలో ఉన్నవారికి ఏ రంగులైనా బాగుంటాయి. ముఖ్యంగా గోల్డ్, గులాబీ, పండు ఎరుపు, వంగపువ్వు, ఊదా, నీలం, నలుపు రంగులు అయితే ఇలాంటివారు ముఖానికి వేసుకునే మేకప్ విషయంలో ఎంత పరిమితంగా ఉంటే అంత మంచిది. ఇలాంటివారు మెరుపుల జోలికి వెళ్లకపోవడమే మంచిది. కాస్త రంగు తక్కువ ఉన్నాం కాబట్టి అదనపు హంగులు జత చేస్తే అందంగా కనిపించేయవచ్చనుకుంటారు చాలామంది. కానీ అది పొరపాటు. ఇలాంటివారు లేత రంగుల్ని ప్రయత్నించాలి. చర్మాన్ని మెరిపించేలా వెండి, రాగి, టెర్రకోట నగల్ని ఎంచుకుంటే ఇంకా ప్రత్యేకంగా కనిపిస్తారు.



# చదువు

ఐసీబీఆర్‌లో పోస్టుల కోసం www.isro.gov.in/ICRB_Recruitment5.html వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవచ్చు.



## యువతా టెక్నాలజీదే భవిత!

ప్రస్తుతం ప్రపంచం టెక్నాలజీతో వేగంగా పరుగెడుతోంది. సాంకేతిక విప్లవంతో మానవాళి జీవన విధానంలో ఎంతో మార్పు వచ్చింది. ఈ సాంకేతికతతో రోజురోజుకూ ఇంకా అభివృద్ధి చెందుతూనే ఉంటుంది. అందుకే ఎడ్యుకేషన్, జాబ్ మార్కెట్‌లో భవిష్యత్తు టెక్నాలజీదే అని ఇప్పటికే నిపుణులు చెప్పారు. ప్రధానంగా రోబోటిక్స్, ఆటోమేషన్ టెక్నాలజీలో పట్టు సాధించిన యువతకు బోలెడు ఉద్యోగాలుఉంటాయని వివరిస్తున్నారు.లి అడ్వాన్స్‌డ్ రోబోటిక్స్ రోబోలతో భవిష్యత్తులో ప్రపంచం నడుస్తుందని టెక్నాలజీ నిపుణులు అంటున్నారు. కానీ, ఇప్పటికే రోబోలను చాలాచోట్ల ఇన్‌స్టాల్ చేశారు. వాటి వినియోగం భవిష్యత్తులో ఇంకా విరివిగా ఉండబోతుంది. ముఖ్యంగా యువత ఈ తరహా టెక్నాలజీని నేర్చుకుంటే, వారి కెరీర్ అత్యద్భుతంగా ఉంటుందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

సమాచారం

## ఐసీఆర్‌బీలో 526 పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

ఇస్రో ఆధ్వర్యంలోని ఇస్రో సెంట్రలైజ్డ్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ (ఐసీఆర్‌బి) 526 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్లు, జూనియర్ పర్సనల్ అసిస్టెంట్లు, యూడీసీ, స్టెనోగ్రాఫర్లు.
అర్హత: పోస్టును అనుసరించి కనీసం 60 శాతం మార్కులతో/6.32 సీజీపీఏతో గ్రాడ్యుయేషన్/ డిప్లొమా. స్టెనోగ్రాఫర్ పోస్టుకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఏడాది పని అనుభవం. కంప్యూటర్ పరిజ్ఞానం.
వయసు: 28 ఏళ్లు మించకూడదు.
ఎంపిక: రాతపరీక్ష/ స్కిల్ టెస్ట్/ కంప్యూటర్ లిటరసీ టెస్ట్/ స్టెనోగ్రఫీ టెస్ట్ ఆధారంగా. ఫీజు: రూ.100
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా.
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: 20.12.2022.
దరఖాస్తుకు చివరి తేదీ: 09.01.2023

https://www.telugudesam.org/



> ఏపీలో గిరిజనులకు సురక్షిత పరిస్థితులు లేవు. గిరిజనుల సంస్కృతి దెబ్బతింటోంది. గిరిజనులు భూములు కోల్పోతున్నారు.
>
> – కనకమేడల రవీంద్రకుమార్, టిడిపి ఎంపి



# పాకిస్థాన్ 'పగ'మంచు.. సరిహద్దుల్లో డ్రోన్ స్మగ్లింగ్

దట్టమైన పొగమంచు పాకిస్థాన్‌కు అవకాశంగా మారుతోంది. భారత-పాక్ సరిహద్దులో ముఖ్యంగా పంజాబ్‌లోకి ఇటీవల తరచూ డ్రోన్ల దాడి కొనసాగిస్తోంది. ఈ డ్రోన్‌ల ద్వారా మాదక ద్రవ్యాలు, ఆయుధాలు తరలించేందుకు స్మగ్లర్లు చేస్తున్న ప్రయత్నాల నేపథ్యంలో సరిహద్దు భద్రతా దళం పంజాబ్‌లోని భారత్-పాకిస్థాన్ సరిహద్దు సమీపంలో నిఘాను పెంచింది. ఈ ప్రాంతాన్ని దట్టమైన పొగమంచు ఆవరించి ఉన్న నేపథ్యంలో గత కొన్ని రోజులుగా సరిహద్దు దాటి ఆయుధాలు, హెరాయిన్ వంటి మాదకద్రవ్యాలు భారత భూభాగంలోకి నెట్టడానికి డ్రోన్ కదలికలు గణనీయంగా పెరిగాయి. 'మేము పెట్రోలింగ్ పెంచాం. నకాస్ (చెక్ పాయింట్లు) వద్ద బీఎస్ఎఫ్ (సరిహద్దు భద్రతా దళం) సిబ్బంది స్మగ్లర్ల కుటిల యత్నాలను అడ్డుకోవడానికి అప్రమత్తంగా ఉంది.' అని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈ ఏడాది అంతర్జాతీయ సరిహద్దు దగ్గర 200కి పైగా పాకిస్థానీ డ్రోన్ల కదలికలు నమోదయ్యాయని పంజాబ్ పోలీసు అధికారి ఒకరు చెప్పారు. అంతర్జాతీయ సరిహద్దులో దట్టమైన పొగమంచు కమ్ముకోవడం స్మగ్లర్లకు అనుకూలంగా మారింది. కేవలం ఒక నెలలో సరిహద్దు ప్రాంతాల సమీపంలో ఆరు రోటర్లతో కూడిన హెక్సాకాప్టర్లు సహా ఎనిమిది డ్రోన్‌లను కాల్చివేసినట్లు అధికారి తెలిపారు. అమృత్‌సర్, తరన్ తరన్, ఫజిల్కా జిల్లాల్లో తరచూ డ్రోన్ కదలికలు నమోదవుతున్నాయని, ముఖ్యంగా రాత్రుళ్లు, తెల్లవారుజామున ఉంటున్నాయని ఆయన తెలిపారు. స్మగ్లర్లు డ్రోన్‌లపై లైట్లను అంటుకునే టేప్‌తో కప్పడం వల్ల గుర్తించడం కష్టంగా మారింది. ఈ నెల ప్రారంభంలో బీఎస్ఎఫ్ దళాలు 25 కిలోల హెరాయిన్, ఒక పిస్టల్, 50 రౌండ్ల మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి.

సన్నాహాలు

## హంటర్ కిల్లర్ డ్రోన్ల కొనుగోలుకు ప్రయత్నాలు

హంటర్ కిల్లర్ యూఏవీలుగా వర్గీకరించిన ఎంక్యూ-9 రీపర్ డ్రోన్లను కొనుగోలు చేయడానికి భారత్ సన్నాహాలు చేస్తోంది. ఇందుకోసం యునైటెడ్ స్టేట్స్‌తో బిలియన్ డాలర్ల ఒప్పందంపై సంతకం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. కచ్చితమైన దాడులకు లేజర్ గైడెడ్ హెల్‌ఫైర్ క్షిపణులు ఉపయోగపడతాయి.



కాల్పులు

## పాక్ డ్రోన్‌ను కూల్చివేసిన బీఎస్ఎఫ్ జవాన్లు

పంజాబ్‌లోని అంతర్జాతీయ సరిహద్దు నుంచి భారత్‌లోకి ప్రవేశించిన పాకిస్థాన్ డ్రోన్‌ను బీఎస్ఎఫ్ బలగాలు అడ్డుకున్నారు. దీంతో ఆ డ్రోన్ పాక్ భూభాగంలోనే పడిపోయింది. మంగళవారం రాత్రి 7.20 గంటలకు సరిహద్దు భద్రతా దళం సైనికులు డ్రోన్‌ను కూల్చివేశారని. దానిని పాకిస్థాన్ రేంజర్లు తీసుకెళ్లారన్నారు.



చర్యలు

## 43 మంది గార్డులపై కేసు

అలహాబాద్ యూనివర్శిటీకి చెందిన 43 మంది సెక్యూరిటీ గార్డులపై అలహాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ముగ్గురు విద్యార్థులపై హత్యాయత్నం చేశారనే అభియోగంపై కేసు నమోదైంది. మాజీ విద్యార్థి, కాంగ్రెస్ పీసీసీ కార్యదర్శిపై దౌర్జన్యాన్ని ఎదుర్కొన్న సందర్భంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గార్డులపై కేసు నమోదు చేశారు.

రిలీజ్

## గుజరాత్ ఆప్ అధ్యక్షుడు గోపాల్ ఇటాలియా విడుదల



మతపరమైన మనోభావాలను దెబ్బతీశారనే ఆరోపణలు ఎదురైన కేసులో గుజరాత్ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధ్యక్షుడు గోపాల్ ఇటాలియాను పోలీసులు అరెస్టు చేశారు. ఆయన వెంటనే బెయిల్‌పై విడుదలయ్యారు. భారత శిక్షాస్మృతిలోని సెక్షన్ 295-ఏ (మతభావాలను ఉల్లంఘించడం) కింద భావ్‌నగర్ జిల్లాలోని ఉమరాల పోలీస్ స్టేషన్‌లో సెప్టెంబర్ 4న కేసు నమోదు చేసినట్లు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రవీంద్ర పటేల్ తెలిపారు. ఈ నేపథ్యంలో గోపాల్ ఇటాలియాను అరెస్టు చేశామని, అయితే, ఆయన బెయిల్‌పై విడుదలయ్యారని పేర్కొన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టేలా ఎవరు ప్రవర్తించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇదేం చోద్యం

## బాలికలకు తాంత్రిక చికిత్సపై చర్యలు

ఉత్తరప్రదేశ్‌లోని మహోబాలో ఉన్న ఓ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసిన 15 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారు. వీరికి తాంత్రిక వైద్యం చేయించిన వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. బాలికలను ఆసుపత్రిలో చేర్పించకుండా పాఠశాల యాజమాన్యం మంత్రగాడితో చికిత్స చేయించారు. తాంత్రిక పూజలతో ఆరోగ్యవం తులవుతారని పూజలు చేయించారు. విషయం తెలుసుకున్న పోలీసులు మంత్రగాడిని పంపించివేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

బైడెన్ మీ డబ్బు విరాళం కాదు. ప్రపంచ భద్రత, ప్రజాస్వామ్యాలకు పెట్టుబడి. నేను ఇక్కడ ఉండటాన్ని గౌరవంగా భావిస్తున్నాను. ఎన్ని కష్టాలు వచ్చినా ఉక్రెయిన్ కుప్పకూలదు. సజీవంగానే ఉండి పోరాడుతుంది. - జెలెన్‌స్కీ, ఉక్రెయిన్ అధ్యక్షుడు






LISTEN

ఉక్రెయిన్‌లోని డోనెట్స్క్ ప్రావిన్స్‌లోని బఖ్‌ముట్‌లో ఫ్రంట్-లైన్ దళాలు ఆటోగ్రాఫ్ చేసిన ఉక్రెయిన్ జెండాను చట్టసభ సభ్యులకు అందించారు. సభాపతి నాన్సీ పెలోసి, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ సభా వేదికపై ఆయన వెనుక జెండాను ప్రదర్శించారు.

# ఈ సాయం దాతృత్వం కాదు, శాంతికి పెట్టుబడి
# అమెరికాలో జెలెన్స్కీకు ఘనస్వాగతం

ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ బుధవారం అమెరికా పర్యటన విజయవంతమైందనే చెప్పుకోవాలి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, కాంగ్రెస్ సభ్యుల నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. అమెరికా మిలిటరీ, ప్రతి ఒక్క అమెరికన్‌ను, ప్రజాప్రతినిధులకు తాను కృతజ్ఞతలు చెబుతున్నానని ఆయన చెప్పారు. అమెరికా పర్యటన సందర్భంగా ఉక్రెయిన్‌కు అమెరికా చేస్తున్నది దాతృత్వం కాదని, ప్రపంచ భద్రత, ప్రజాస్వామ్యం పరిరక్షణలో పెట్టుబడిగా పరిగణించాలని ఆయన అన్నారు. యుద్ధ ప్రయత్నాలకు నిధులు సమకూర్చినందుకు అమెరికన్లకు కృతజ్ఞతలు తెలిపారు. గత ఫిబ్రవరిలో రష్యా యుద్ధం ప్రకటించిన తరువాత ఆయన జరుపుతున్న తొలి విదేశీ పర్యటన ఇదే! రష్యాను ఓడించడానికి ఉక్రెయిన్ చేసిన ప్రయత్నాలకు గత సంవత్సరంలో అందించిన సైనిక, ఆర్థిక సహాయం చాలా ముఖ్యమైనదని, భవిష్యత్తులో మరింత ఎక్కువ సాయం కోసం విజ్ఞప్తి చేశారు. అతని రాకకు ముందు అమెరికా తాజాగా 1.8 బిలియన్ డాలర్ల సైనిక సహాయ ప్యాకేజీని ప్రకటించింది. మొదటి సారిగా పేట్రియాట్‌ఉపరితలం నుంచి గగనతలానికి క్షిపణులు సహా ఉక్రెయిన్‌కు అదనపు అత్యవసర సహాయంగా సుమారు 45 బిలియన్ల డాలర్ల తాజా వ్యయ ప్యాకేజీపై ఈ వారం ఓటు వేయాలని కాంగ్రెస్ ప్లాన్ చేసింది. జో బిడెన్ వ్యూహాత్మక సంప్రదింపుల కోసం ఓవల్ కార్యాలయంలో జెలెన్స్కీకి ఆతిథ్యం ఇచ్చిన తర్వాత కాంగ్రెస్‌లో ప్రసంగించారు. ఉక్రెయిన్‌కు తమ ఐక్య రక్షణను కొనసాగిస్తామని చెప్పారు. ఉక్రెయిన్ ఉనికికే ప్రమాదం కలిగేలా రష్యా క్రూర దాడిచేస్తోందని, న్యాయమైన శాంతి తీసుకురావడానికి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. జెలెన్స్కీ బిడెన్‌తో మాట్లాడుతూ, తాను త్వరగా మళ్లీ సందర్శించాలనుకుంటున్నానని, అమెరికా మద్దతు కారణంగానే ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉండడం వల్లనే ఈ పర్యటన సాధ్యపడిందని చెప్పారు.

తొలగింపు

## లంకలో గైర్హాజరవుతున్న సైనికులకు ఉద్వాసన

విధులకు గైర్హాజరైన 20వేల రక్షణ సిబ్బంది జాబితాను శ్రీలంక తయారుచేసింది. వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అధికార వర్గాలు తెలిపాయి. అధికారికంగా వారి సేవల నుంచి తొలగించినట్లు శ్రీలంక రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం తెలిపింది.



## జైలు నుంచి విడుదల కానున్న శోభారాజ్

కరడుగట్టిన నేరగాడు, సీరియల్ కిల్లర్ చార్లెస్ శోభారాజ్ (78) కారాగారం నుంచి బయటకు రానున్నాడు. ప్రస్తుతం నేపాల్‌లో జైలుశిక్ష అనుభవిస్తున్న అతణ్ని విడుదల చేయాలని ఆ దేశ సుప్రీంకోర్టు బుధవారం ఆదేశించింది. శోభారాజ్.. భారత్, వియత్నాం మూలాలున్న ఫ్రాన్స్ వ్యక్తి. 1970ల్లో అతడు 15-20 మందిని హత్య చేసినట్లు అంచనా. అతణ్ని 'బికినీ కిల్లర్' అని కూడా పిలుస్తుంటారు.

## ఉక్రెయిన్‌కు పాక్ ఆయుధ సాయం

తూర్పు యూరప్ మీదుగా ఉక్రెయిన్‌కు మోర్టార్లు, రాకెట్ లాంచర్లు, ఫిరంగిని పంపాలని పాకిస్థాన్ యోచిస్తోంది. ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజన్ల తయారీలో నిమగ్నమైన ఉక్రెయిన్ నుంచి ఎంఐ-17 హెలికాప్టర్లను ఇస్లామాబాద్ ఆశిస్తోందని తెలుస్తోంది. కైవ్, ఇస్లామాబాద్ మధ్య సైనిక, పారిశ్రామిక సబంధాలు కొత్త కాదు. పాకిస్థాన్ టి-80యుడి ఫ్లీట్‌ను మరమ్మతు చేయడానికి కైవ్ అంగీకరించినట్లు సమాచారం.



నియుక్త ప్రధాని బెంజమిన్ నెతన్యాహు బుధవారం కొత్త సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశారు. ఇది ఇప్పటివరకు అధికారంలో ఉన్న అత్యంత మితవాద ఇజ్రాయెల్ ప్రభుత్వానికి అధిపతిగా తిరిగి అధికారంలోకి రావడానికి వేదికను ఏర్పాటు చేసింది. నెతన్యాహుకు చెందిన లికుడ్ పార్టీ తన భాగస్వామ్య పార్టీలతో గత వారం నుంచి ఎడతెరపి లేని చర్చలు జరుపుతోంది.

దురాక్రమణ

## రష్యా సామర్థ్యాన్ని దిగజార్చాలి: సునాక్

మాస్కోకు ఇరాన్ అందిస్తున్న డ్రోన్ల సాయంతో ఉక్రెయిన్‌లో దురాక్రమణ యుద్ధాన్ని కొనసాగిస్తున్నందున రష్యా సామర్థ్యాన్ని దిగజార్చడానికి పశ్చిమ దేశాలు పనిచేయాలని బ్రిటిష్ ప్రధాన మంత్రి రిషి సునాక్ అన్నారు. లాట్వియా రాజధాని రిగాలో జాయింట్ ఎక్స్‌పెడిషనరీ ఫోర్స్ శిఖరాగ్ర సమావేశంలో సునాక్ మాట్లాడారు. రష్యా నుంచి ఎదురయ్యే బెదిరింపులపై స్పందను తీవ్రరూపంలో చూపించేందుకు సిద్ధమవుతోంది.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఒక్కోసారి మనకు తెలియకుండానే అవకాశాలు మిస్ చేసుకుంటాం. కొన్ని మనకు తెలియకుండానే అవకాశాలు మనల్ని వెతుక్కుంటూ వస్తాయి. 'రంగస్థలం' అవకాశం చేజారినప్పుడు బాధపడ్డాను.

– అనుపమ పరమేశ్వరన్, కథానాయిక





2

ఇప్పటికే విడుదలైన 'పఠాన్'లోని మొదటి పాట 'బేషరమ్ రంగ్' విమర్శలు ఎదుర్కొంటోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ సినిమా నుంచి రెండో పాట విడుదలైంది.

## మనస్సును కదిలిస్తున్న 'రంగమార్తాండ' షాయరీ

కృష్ణవంశీ తెరకెక్కిస్తున్న చిత్రం 'రంగమార్తండ' సినిమా నుంచి 'నేనొక నటుడ్ని' అనే షాయరీని చిత్రబృందం బుధవారం విడుదల చేసింది. ఈ షాయరీకి చిరంజీవి తన గొంతుతో ప్రాణం పోశారు. ప్రేక్షకుల మనస్సును కదిలించేలా చెప్పారు. ఓ నటుడి ప్రస్థానాన్ని, అంతరంగాన్ని ప్రేక్షకుడి గుండెకు హత్తుకునేలా ఉద్వేగభరితంగా ఈ కవిత ద్వారా వర్ణించారు. మరాఠీ చిత్రం 'నట సమ్రాట్'కు ఇది రీమేక్. రంగస్థల నటుల జీవితాన్ని ఆధారంగా చేసుకుని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రకాశ్‌రాజ్, రమ్యకృష్ణ, బ్రహ్మానందం ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ మూవీకి ఇళయరాజా స్వరాలు అందించారు. ఈ షాయరీ వినే ప్రతి నటుడు తన కోసమే రాశారని భావించేలా లక్ష్మీ భూపాల ఎంతో అర్థవంతంగా దీనిని రాయడం విశేషం.



## ఆస్కార్ బరిలో 'ఆర్ఆర్ఆర్' నాటు నాటు సాంగ్

'ఆర్ఆర్ఆర్' ఆస్కార్ దిశగా అడుగులేస్తోంది. ఎంఎం కీరవాణి కంపోజ్ చేసిన పాపులర్ సాంగ్ 'నాటు నాటు' బెస్ట్ సాంగ్ విభాగంలో షార్ట్‌లిస్ట్ చేయబడింది. ఈ కేటగిరీకి 81 పాటలు అర్హత సాధించగా వాటిలో 15 పాటలు షార్ట్‌లిస్ట్‌కు ఎంపిక చేయబడ్డాయి. నామినీలను నిర్ణయించడానికి మ్యూజిక్ బ్రాంచ్ సభ్యులు ఓటు వేస్తారు. మొత్తం 23 పోటీ విభాగాల్లో నామినేషన్లను 2023 జనవరి 24న ప్రకటిస్తారు. ఇక 95వ అకాడమీ అవార్డుల ఫైనల్ ఈవెంట్ 2023 మార్చి 12న నిర్వహించబడుతుంది. కాగా అకాడమీ 23 కేటగిరీల్లో 10 షార్ట్‌లిస్ట్‌లను ప్రకటించగా అందులో 'ఆర్ఆర్ఆర్' కూడా ఒకటి.

# క్రీడలు

భారత్, శ్రీలంక మధ్య తొలి టీ20 మ్యాచ్ జనవరి 3న జరగనుంది.



## ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌కు కెరీర్ అత్యుత్తమ ర్యాంకు

టీమ్‌ఇండియా ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ టెస్టుల్లో కెరీర్ అత్యుత్తమ ర్యాంకు సాధించాడు. బుధవారం ఐసీసీ ప్రకటించిన బౌలింగ్ జాబితాలో అక్షర్ 20 స్థానాలు మెరుగై 18వ ర్యాంకులో నిలిచాడు. బంగ్లాదేశ్‌తో తొలి టెస్టులో 5 వికెట్లు తీసిన అక్షర్ 650 పాయింట్లతో టాప్-20 ర్యాంకింగ్స్‌లో చోటు సంపాదించాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లో సత్తాచాటి 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు సొంతం చేసుకున్న కుల్దీప్‌యాదవ్ 19 స్థానాలు మెరుగై 49వ ర్యాంకు సాధించాడు.

### నేటి మ్యాచ్‌లు

ఇంగ్లాండ్ ఉమెన్ x వెస్టిండీస్ ఉమెన్
(రా.3.30 నుంచి)

# టీమ్ ఇండియా పూర్తిస్థాయి కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా?



కెప్టెన్ అయిన రోహిత్ శర్మ వరుస గాయాలు, ఫిట్‌నెస్ లేమితో బాధపడుతున్నాడు. దీంతో ప్రస్తుతం జరుగుతున్న బంగ్లాదేశ్ టెస్ట్ సిరీస్‌కు పూర్తిగా దూరమయ్యాడు. ఇప్పటికే టీ20 సిరీస్ నుంచి తప్పుకున్నాడు. టీ20 ప్రపంచకప్‌లో కూడా జట్టు కెప్టెన్‌గా అంతగా ఆకట్టుకోలేపోయాడు. ఈ నేపథ్యంలో భావి కెప్టెన్‌గా భావిస్తున్న స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు టీమ్‌ఇండియా వన్డే, టీ20 జట్టు కెప్టెన్‌గా నియమించనున్నారని సమాచారం. ప్పటికే ఈ విషయాన్ని పాండ్యాకు జట్టు యాజమాన్యం చెప్పినట్లు తెలిసింది. అయితే అతని నాయకత్వ సామర్థ్యాన్ని రానున్న రోజుల్లో పరీక్షించనున్నారు. ఇప్పటికే 5 టీ20 మ్యాచ్‌ల్లో మెన్ ఇన్ బ్లూకు కెప్టెన్‌గా వ్యవహరించిన పాండ్యా.. 4 సార్లు జట్టుకు విజయాన్ని అందించారు. ఈ జూన్‌లో జట్టులో తిరిగి చేరిన పాండ్యా.. టీమ్‌ఇండియాలో స్థానం సొంతం చేసుకున్నాడు. ఈ ఏడాది జరిగిన ఐపీఎల్‌లో హార్దిక్ నేతృత్వంలో బరిలోకి దిగిన గుజరాత్ జట్టు టైటిల్‌ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఫిట్‌నెస్ సమస్య రోహిత్‌ను వెంటాడుతున్నాయి. యువకుడైన పాండ్యా పూర్తి ఫిట్‌గా ఉండటం, జట్టులో తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడంతో జట్టు యాజమాన్యం కెప్టెన్సీ మార్పుపై తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో వచ్చే నెల 3 నుంచి స్వదేశంలో శ్రీలంకతో జరుగనున్న వన్డే సిరీస్‌కు ఎవరిని కెప్టెన్‌గా నియమిస్తారనే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. వచ్చేవారం చివర్లో జట్టును ఎంపిక చేయనున్నారు.

చైతన్యరథం

చంద్రబాబునాయుడు సభలకు పోటెత్తుతున్న ప్రజలను చూసి వైసిపి నేతలకు వణుకు పుడుతోంది. అందువల్లనే చౌకబారు విమర్శలకు దిగుతూ తమ భయ్యాని కప్పిపుచ్చుకుంటున్నారు.

– నారా లోకేష్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి






# పార్టీ కోసం కార్యకర్తలకు అండగా ఉంటాం

పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు భవిష్యత్ లో ప్రాధాన్యత ఉంటుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. యువ నాయకుడు వల్లూరి కిరణ్ రూపొందించిన "చంద్రన్న సైనికుడు" డైరీని ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని.ఆవిర్భావం నుంచి పార్టీలో యువతకు తగు ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. అలాగే పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు భవిష్యత్ లో తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా పార్టీ జెండా దించకుండా పనిచేస్తున్న కార్యకర్తల సేవలు అమూల్యమైనవన్నారు. ఈ సందర్భంగా డైరీ రూపొందించిన వల్లూరి కిరణ్ ను ప్రత్యేకంగా చంద్రబాబు అభినందించారు. భవిష్యత్ లోనూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు.





## చంద్రబాబు పాలన కోసం ప్రజలు ఎదురుచూపులు

ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇంతటి ఘోరమైన ప్రభుత్వాన్ని మునుపెన్నడూ చూడలేదని వైసీపీ ప్రభుత్వంపై తెలుగుదేశం నేతలు మండిపడ్డారు. గురువారం ఉదయం స్థానిక 3వ డివిజన్ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ,మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), రాష్ట్ర కార్యదర్శులు కాశి నవీన్ కుమార్, వాసిరెడ్డి రాంబాబు తదితరులు డివిజన్లోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన మూడు నెలలలోపే వైసిపి ప్రభుత్వ అసమర్థత ప్రజలు తెలుసుకున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల పేరు చెప్పి దోపిడీ చేయడం తప్ప చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో మజ్జి రాంబాబు, మాలే విజయలక్ష్మి, దాస్యం ప్రసాద్, సింహా నాగమణి, జక్కంపూడి అర్జున్ పాల్గొన్నారు.

## సంక్షిప్తం

### వదంతులు

కరోనా ఎక్స్ బీబీ వేరియంట్ పేరుతో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని కేంద్రం సూచించింది. అలజడి సృష్టించేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది.

### ఆవిష్కరణ

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు విశ్వనాథం విగ్రహాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. కాలేజ్ అర్ధశతాబ్ది వేడుకల్లో భాగంగా ఈ విగ్రహం ఏర్పాటు చేశారు.

### అస్వస్థత

ఐరన్ మాత్రలు వికటించి పోలాకి మండలం నందిగాం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. బాధిత విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంటనే ఆసుపత్రికి తరలించారు.

## అక్రమ అరెస్టులు

తాడేపల్లి ఆదేశాలతో పోలీసులు మాచర్ల టీడీపీ నాయకులపై తప్పుడు కేసులు పెట్టి అక్రమ అరెస్టులు చేస్తున్నారని పొలిట్ బ్యూరో సభ్యులు బోండా ఉమామహేశ్వర రావు ఆరోపించారు. జిల్లా ఎస్పీ పల్నాడు వైసీపీ అధ్యక్షుడిలా పనిచేస్తున్నారని విమర్శించారు. టీడీపీ నేతల ఇకు ,, కార్లు తగలబెడితే కేసులు పెట్టకుండా నిందితులను కాపాడుతున్నారన్నారు.



LISTEN

అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదు

## టిడిపి ప్రభుత్వం ఏర్పాటు తథ్యం: పరిటాల సునీత



అనంతపురం రూరల్ మండలం, పూలకుంట గ్రామంలో పరిటాల సునీతమ్మ అధ్వర్యంలో ఇదేం ఖర్మ రాప్తాడు నియోజకవర్గానికి కార్యక్రమం జరిగింది. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో గ్రామస్థులతో మమేకమైన వారి సమస్యలను అడిగి తెలుసుకొని రాసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయమని, అప్పుడు ప్రజల సమస్యలు తేలికగా పరిష్కరమవుతాయని అన్నారు.

కుట్ర

## వృద్ధాప్య పింఛన్ల రద్దుకు వైసిపి ప్రభుత్వం కుట్ర

పట్టణాల్లో పేద వృద్ధులకు అనాదిగా గత ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్న వృద్ధాప్య పింఛన్లు తొలగించేందుకు వైసిపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, పింఛన్ల పంపిణీ శాతాన్ని తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేసిందని, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం హామీల అమలు 90% అని ప్రచారం చేసుకుంటూనే పదకాల లబ్ధికి అర్థం పర్థంలేని మెలికలు పెడుతూ పేదలను అందుకు దూరం చేస్తుందన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/





ప్రజా స్పందనతో చంద్రబాబులో ఉత్సాహం మరింత ఇనుమడిస్తోంది. అందుకే నిర్విరామంగా చంద్రబాబు ప్రజలతో మమేకం అవుతున్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో చంద్రబాబుకు లభిస్తున్న జనాదరణ అధికారపార్టీకి మింగుడుపడటం లేదు. చంద్రబాబు పర్యటనలకు వస్తున్న ప్రజాస్పందనతో, అధికార పార్టీ ఎన్నో ఆశలు పెట్టుకున్న మూడురాజధానుల వాదన దూదిపింజలా తేలిపోతోంది.

# ఉత్తరాంధ్రలో చంద్రబాబుకు బ్రహ్మరథం

**బాబుతోనే భవిత అంటున్న యువత - మహిళల మంగళహారతులు - రహదారులపై జనప్రవాహం**

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పర్యటనలకు ప్రాంతాలకు అతీతంగా ప్రజాస్పందన వెల్లువెత్తుతోంది. రాష్ట్ర, ప్రాంతం, సమయంతో నిమిత్తం లేకుండా చంద్రబాబు కోసం ప్రజానీకం ఆర్తితో ఎదురుచూస్తోంది. ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్లో రాష్ట్రాన్ని కాపాడటం ఒక్క చంద్రబాబుకే సాధ్యం అన్న భావన ప్రతిఒక్కరిలోనూ కానవస్తోంది. అందుకే అర్ధరాత్రి వరకు పర్యటన సాగినా, గజగజ లాడే చలిలోనూ తమ ఆపద్బాంధవుని కోసం ప్రజానీకం ఎదురుచూస్తోంది. ప్రధానంగా మహిళలు, యువకులు ఇంతకు ముందెన్నడూ లేని రీతిలో చంద్రబాబుకు బ్రహ్మరథం పడుతున్నారు.

## అచ్చెన్నాయుడుతో కలిసి

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కె అచ్చెన్నాయుడుతో కలిసి ఉత్తరాంధ్ర పర్యటన నిమిత్తం బయలుదేరిన చంద్రబాబుకు విశాఖ విమానాశ్రయం నుంచే ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అక్కడి నుంచి విజయనగరం జిల్లాలో ప్రవేశించేవరకు అడుగడుగునా ఘనస్వాగతం లభించింది. పలుచోట్ల పార్టీ నాయకులు గజమాలలతో స్వాగతం పలికారు. పొందూరు వంటి చోట్ల షెడ్యూల్ ప్రకారం సమావేశం లేనప్పటికీ, పెద్ద ఎత్తున ప్రజానీకం తరలిరావడం చూసి, చంద్రబాబు వారి నుద్దేశించి ప్రసంగించారు. చంద్రబాబు వెంట అచ్చెన్నాయుడు పర్యటన ఆసాంతం పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన టిడిపి నాయకులు చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు.




చంద్రబాబు రోడ్‌షో రాజాం చేరుకునే సమయానికి జనప్రభంజనం వెల్లువెత్తింది. ఇసుకేస్తే రాలనంతగా జనం పోటెత్తారు. అక్కడ మాజీమంత్రి కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో భారీగా స్వాగత ఏర్పాట్లు చేశారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజానీకాన్ని చూసి చంద్రబాబు సైతం మరింత ఉత్సాహంగా ప్రసంగించారు.









# రాష్ట్రాన్ని కాపాడే బాధ్యత నాదే



రాష్ట్రంలో పరిస్థితుల్ని చక్కదిద్ది కాపాడే బాధ్యత తాను తీసుకుంటానని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లాలో పర్యటిస్తున్న చంద్రబాబు గురువారం రాత్రి పలుచోట్ల ప్రజల ఉద్దేశించి ప్రసంగించారు. పలుచోట్ల రోడ్ షోలలో చంద్రబాబు మాట్లాడుతూ ప్రతి ఇంటిపైనా టిడిపి జండా ఎగరాలన్నారు. రాష్ట్రంలో అరాచక పరిస్థితులు ఉన్నాయన్నారు. అచ్చన్నాయుడు, రవికుమార్ వంటి వాటిపై కేసులు పెట్టి ఏం సాధించారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం అక్రమంగా పెట్టే కేసులకు ఎవరూ భయపడవద్దని సూచించారు. పొందూరులో సమావేశం లేకపోయినా పెద్ద ఎత్తున ప్రజానీకం గుమిగూడటంతో వారి నుద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. పొందూరు ఖద్దరు అభివృద్ధికి తాను చర్యలు చేపట్టినట్టు చెప్పారు. చేనేత కార్మికులకు తెలుగుదేశం పార్టీ అండగా వుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. భవన నిర్మాణ కార్మికులు టిడిపి జండాలు పట్టుకొని " చంద్రన్నా మాకు ఇసుక ఇప్పిస్తే మా పనులు మేము చేసు కుంటాం అని కోరుతున్నట్టు చెప్పారు. పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు తామంతా చదువుకున్నాక ఉద్యోగాలు కావాలంటే బాబు రావాలి అంటున్నారన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేసి వారికి స్వావలంబన కలగచేసినట్టు చంద్రబాబు వివరించారు.

## ఉత్తరాంధ్రపై జగన్ సవతి తల్లి ప్రేమ

ఉత్తరాంధ్రపై జగన్ సవతి తల్లిప్రేమ చూపుతున్నారని చంద్రబాబు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన మూడున్నర సంవత్సరాలలో ఒక్క నీటిపారుదల ప్రాజెక్ట్ పనీ కూడా పూర్తి చేయలేదన్నారు. చెత్తపైన సైతం పన్నువేసిన ఘనత జగన్ కే దక్కుతుందని విమర్శించారు. ముందస్తు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీ ఓటమి ఖాయమని వెల్లడించారు.

అధికారం శాశ్వతం కాదని జగన్ గుర్తుపెట్టుకోవాలన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్ర సర్వనాశనం అయిందని, దానిని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపైనా వున్నదని చంద్రబాబు చెప్పారు.







